# ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



కౌడిపల్లి, మే 29 (సిరి న్యూస్) : మండల పరిధి మూట్రాజ్ పల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ధ్వజ స్ధంభ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం గురువారం అత్యంత భక్తిశ్రద్దలతో అంగరంగ వైభవంగా ప్రారంభించారు. వేద పండితులు రామకృష్ణ శర్మ ,మనోజ్ శర్మ ,నటరాజ్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా మొదటి రోజు ఉదయం విఘ్నేశ్వర పూజ ,స్వస్తి పుణ్యాహ వాచనము, రక్షబంధన ధారణ, ఆచార్య ధీ రూత్విక్ విరనం, సర్వతాభద్ర సహిత మంటపారాధన ,దేవత విగ్రహ మూర్తుల ఊరేగింపు, అగ్ని ప్రతిష్ట, ఆదివాస గణపతి రుద్ర సహిత, నున్యూ హనుమాన్ హోమాలు జలాధివాసం తీర్ధ ప్రసాద వితరణ చేశారు తేదీ 30 శుక్రవారం మంటపారాధన, ఆదావాస హోమము ,మహస్ర వనము, ఆదివాస హోమము,

- ఘనంగా విగ్రహమూర్తుల ఊరేగింపు

ఫలా ,పుష్ప ,శమ్య ధాన్యాదివాసం, తీర్ధ ప్రసాద వితరణ. 31 శనివారము మంట పారాధన, ఆదివాస హోమములు, ఉద్వాసం, యంత్రస్థాపన, మూర్తి ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట ,నేత్రోన్మీలనం, మహాబలి నివేదన, క్షేత్రపాలక సహిత అష్టదిక్పాల బలి, పూర్ణాహుతి ఆశీర్వచనం, ఆచార్యాది ఋత్విక్ సన్మానం తీర్థ ప్రసాద వితరణ. తదితర కార్యక్రమాలు నిర్వహించారు అలాగే ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ ప్రతిష్ట మహోత్సవానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు మరో రెండు రోజులు నిర్వహించే ఉత్సవ కార్యక్రమాలకు పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై తన ధన మన శ్రమ సహకారం చేసి భగవంతుని కృపకు పాత్రులు కావాలని ముట్రాజ్ పల్లి గ్రామ పెద్దలు ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ మహేష్ గుప్తా



శివంపేట్, మే 29 (సిరి న్యూస్) : శివంపేట మండల పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, శివంపేట గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గం సభ్యులు వంజరి కొండల్ పెళ్లిరోజు సందర్భంగా శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో శివంపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్, శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ రాజి పేట పద్మ వెంకటేశ్వర్ ముదిరాజ్, మరియు శివంపేట గ్రామపంచాయతీ తాజా మాజీ పాలకవర్గం సభ్యులు, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో ఎంతో ఉపయోగం



నర్సాపూర్, మే 29 (సిరి న్యూస్): నర్సాపూర్ నియోజకవర్గంలోని కొల్చారం మండలం పోతాన్ శెట్టిపల్లి గ్రామానికి చెందిన బుట్ట వినోద అనారోగ్యంతో హైదరాబాద్లోని పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని కుటుంబ సభ్యుల తెలిపిన

- బాధిత కుటుంబానికి ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

ప్రకారం వినోదకు అత్యవసర చికిత్స నిమిత్తం మంజూరైన లక్ష రూపాయల ఎల్వోసీ పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మాదాపూర్లోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనారోగ్య భారీన పడిన రోగులు ఎటువంటి అనారోగ్యం అయిన చికిత్స చేసుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రవి తేజా రెడ్డి, సమీర్, సాకేత్ తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం

కొల్చారం, మే 30 (సిరి న్యూస్) : నియోజకవర్గంలో పెద్దల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన బి. వినోదకు లక్ష రూపాయల ఎల్ఓసిని ఎమ్మెల్యే సహకారంతో మంజూరు చేయించి గురువారం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా శాయశక్తులా ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, పోతాంశేట్పల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు యాదాగౌడ్, సిద్దిరాములు, యాదయ్య, గౌరిశంకర్, పైతర మాజీ సర్పంచ్ ఎల్లేశం సంతోష్, బాలరాజ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఆలయ నిర్మాణ ప్రతిష్ఠాపనకు ఆహ్వానం

శివంపేట్, మే 29 (సిరి న్యూస్) : మెదక్ జిల్లా శివంపేట్ మండల్ పిల్లుట్ల గ్రామానికి చెందిన రేణుక ఎల్లమ్మ నూతన ఆలయ నిర్మాణ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా బీసీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ సంఘం మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సువాసిని రెడ్డిని ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగింది. అలాగే కాసాల యాదన్న, కొల్చారం మండల్ మాజీ వైస్ ఎంపీపీ సావిత్రి రెడ్డిని ఆహ్వానించడం జరిగింది. ఈకార్యక్రమంలో గౌడ సంఘం .బుర్ర పోచ గౌడ్ బొందిలా శ్రీనివాస్ గౌడ్ బుర్ర మహేష్ గౌడ్ బుర్ర తిరుపతి గౌడ్ బుర్ర రమేష్ గౌడ్ బుర్ర ఆంజనేయులు గౌడ్ బుర్ర సత్యం గౌడ్ కర్రె రమేష్ గౌడ్ బాసంపల్లి శ్రీధర్ గౌడ్ నరేష్ గౌడ్ బి జి ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.



# చిన్నారుల చెవి పోగులు అపహరణ

కౌడిపల్లి, మే 29 (సిరి న్యూస్) : ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారుల చెవి పోగులు గుర్తుతెలియని దుండగులు అపహరించిన సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి లో గురువారం మధ్యాహ్నం 12 గంటలకు గ్రామానికి చెందిన రాజం శ్రీకాంత్, మనీషా దంపతులకు ముగ్గురు సంతానం మొదటి కూతురు యక్షిత 6 సం,, రెండవ కూతురు సహస్ర 5 సం,, కూతురు తన్విక 5 నెలల పాపకి పుట్టు వెంట్రుకలు తీసే క్రమంలో రాజ్యం శ్రీకాంత్ మనిషాలు ఇంటి పనులలో నిమగ్నమై ఉన్నారు. వీరి ఇద్దరు కూతుళ్లు ఇంటి బయట సీసీ రోడ్డుపై ఆడుకుంటూ ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి చిన్నారులు తో మాటలు కలిపి ఇద్దరి చెవిపోగులను కత్తిరించుకొని వెళ్లారు. ఇద్దరు చిన్నారులు ఏడుస్తూ తల్లితండ్రులకు చెప్పగా చుట్టుపక్కల గాలించగా ఎక్కడ ఆచూకీ కనిపించలేదు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..